# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 22.02.2025 | 24 క్యారెట్లు 86,784.00 | కిలో వెండి 1,07,653.00 | 34 °C | సంపుటి:3 సంచిక:123

www.vishalabharati.com




## సచివాలయ నిర్మాణంలో
# భారీ అవినీతి..!
### పిల్లర్స్, స్లాబ్ మినహా నాసిరకం మెటీరియల్

- ఐటీ పరికరాల కొనుగోలులోనూ గోల్‌మాల్
- రూ.100 కోట్లకు పైగా దోపిడీ.. టెండర్లు పిలవకుండానే కొనుగోళ్లు
- అనుమతులు లేకుండానే బిల్లుల చెల్లింపు.. ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ సచివాలయం నిర్మాణంలో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో సెక్రటేరియట్ నిర్మాణానికి ఖర్చు చేసిన నిధులు, ఐటీ పరికరాల కొనుగోళ్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికలో వెల్లడైంది. అలాగే నిర్మాణంలోనూ అనేక లోపాలున్నాయని అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్‌కు చెల్లించినట్లు విజిలెన్స్

..మిగతా 2 లో



# ఏపీ నీటి దోపిడీని అడ్డుకోండి

- తెలంగాణకు 116 టీఎంసీలు కేటాయించండి
- కేఆర్ఎంబీకి తెలంగాణ అధికారుల ఫిర్యాదు
- బోర్డు సమావేశం సోమవారానికి వాయిదా

2 లో

# దమ్ముంటే.. చర్చకు రండి..
# ప్లేస్ ఏదైనా నేను సిద్ధం
### కేసీఆర్, కిషన్ రెడ్డి ఇదే నా సవాల్

- చర్చలో ఓడిపోతే ముక్కు నేలకు రాస్తా
- పదేళ్లలో పాలమూరును పడావు పెట్టారు
- కేసీఆర్ హయాంలోనే ఏపీ కృష్ణా జలాల దోపిడీ
- వైఎస్ఆర్, జగన్ సీమకు తరలిస్తుంటే కేసీఆర్ మౌనంగా ఉండిపోయారు
- పాలమూరును కేసీఆర్ పూర్తిచేసుంటే.. చంద్రబాబుతో నీళ్ల పంచాయతీ ఉండేది కాదు
- కమీషన్ల కోసం కక్కుర్తిపడి ప్రాజెక్టులను పట్టించుకోలేదు
- నారాయణపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

*పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 11 ఏళ్ల మోడీ పాలన, 14 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు తాను సిద్ధమని,, కేసీఆర్, కిషన్ రెడ్డి సిద్ధమా అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. ఈ చర్చలో తాను ఓడిపోతే ముక్కు నేలకు రాస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల్లో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.*



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వస్తే కాంగ్రెస్ తరపున నేను, దామోదర రాజనర్సింహ వస్తామని.. ప్రదేశం ఎక్కడైనా తమకు ఇబ్బంది లేదని.. చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అధికారంలోకి వస్తే విదేశాల్లోని నల్లధనం తీసుకొచ్చి దేశంలోని పేదలకు పంచుతానని నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్కరి ఖాతాలలో అయినా వేశారా అని నిలదీశారు. పైగా నల్లధనం ఉన్నవారు

..మిగతా 2 లో



## రాజలింగమూర్తి చనిపోయాక విచారణ ఎలా సాధ్యం?

- ఆయా అంశాలపై వాంగ్మూలం ఎవరిస్తారు..?
- ఫిర్యాదు విచారణార్హం కాదన్న హైకోర్టు
- కేసీఆర్ పిటిషన్‌పై విచారణ 24కు వాయిదా

## కేసీఆర్‌వల్లే కృష్ణా జలాల్లో
# తెలంగాణకు అన్యాయం

- ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు
- ప్రాజెక్టుల పూర్తిచేయకపోవడంతో తీవ్ర నష్టం
- 100 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయాం
- బీఆర్ఎస్ నిర్లక్ష్యంతో దక్షిణ తెలంగాణలో కరువు పరిస్థితులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కృష్ణా ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకు లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మంజూరు చేసిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. SLBC, డిండి,



..మిగతా 2 లో

## ఎల్ఆర్ఎస్ పేరుతో
# రూ.50 వేల కోట్ల దోపిడీకి ప్లాన్

- ఉచితంగా చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా..?
- కేంద్ర బడ్జెట్‌పై బహిరంగ చర్చకు సిద్ధం
- చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జన్‌పథ్ ఎదుట ధర్నా చేయాలి
- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్ వేశారంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అంటూ మండిపడ్డారు. పెద్దపల్లి మీడియా సమావేశంలో మాట్లాడిన



..మిగతా 2 లో



## రేవంత్ ఇంట్లోనైనా
# చర్చకు ఓకే

- 420 హామీలపై చర్చ చేద్దాం
- నిందలు వేయడం మాని.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి
- ఏపీ నీటి దోపిడీ ఆపడం చేతకాక మాపై విమర్శలా..?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 14 నెలల పాలనపై చర్చకు సిద్ధమని.. సీఎం సవాలును స్వీకరిస్తున్నట్లు హరీశ్ రావు తెలిపారు. రేవంత్ రెడ్డి చెప్పిన చోటుకు, చెప్పిన సమయానికి

..మిగతా 2 లో



# మహిళలకు ఏడాదికి రెండు చీరలు!

- 67 లక్షల మందికి ఇస్తాం
- మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ఆడపడుచులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. మహిళా సమాఖ్య సభ్యులకు ఇక నుంచి ప్రతి ఏటా రెండు చీరలు ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో పిట్టలను బెదిరించేందుకు పంట పొలాల చుట్టూ కట్టే నాణ్యతలేని చీరలు ఇచ్చారని, కానీ ఇప్పుడు సొంత ఆడపడుచు

..మిగతా 2 లో

# సీఎం చేతిలో అవినీతి ఐఏఎస్‌ల చిట్టా

- జీఎస్టీ స్కామ్‌లో సోమేశ్‌పై చర్యలు
- అప్పుడు పెత్తనం చేసిన అధికారులు.. ఇప్పుడు బీఆర్ఎస్ కోవర్టుల్లా పనిచేస్తున్నారు
- మా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఒక్కో విభాగాన్ని ప్రక్షాళన చేస్తున్నారు
- మీడియాతో చిట్‌చాట్‌లో మధుయాష్కీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

“బీఆర్ఎస్ హయాంలో పెత్తనం చేసిన అధికారులే.. ఇప్పుడు కోవర్టులుగా మారి బీఆర్ఎస్ పెద్దలకు సహకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు” అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. జీఎస్టీ స్కామ్‌లో రూ.1,100 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడినట్లు సీఐడీ విచారణలో తేలిన నేపథ్యంలో మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో కీలక స్థానాల్లో ఉండి.. ఆ పార్టీ నేతలతో



కలిసి అక్రమాలకు పాల్పడిన అధికారులు ఇప్పుడూ అదే స్థానాల్లో ఉన్నారని, కీలక సమాచారాన్ని ప్రతిపక్ష పార్టీకి

..మిగతా 2 లో

# కొవిడ్ తరహాలో చైనాలో కొత్త వైరస్

- ‘హెచ్‌కేయూ5-కొవ్-2’గా నామకరణం
- గబ్బిలాల్లో గుర్తించిన పరిశోధకులు..
- మనుషులకూ వ్యాపిస్తుందని ప్రకటన

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
22.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## కేసీఆర్‌వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం

తరువాయి భాగం: పాలమూరు-రంగారెడ్డికి నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఇవాళ (శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్‌లో ఏటా 100 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయామని తెలిపారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యంతో దక్షిణ తెలంగాణలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. వచ్చే మూడేళ్లలో కృష్ణా ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన బీఆర్ఎస్ నాయకులకు కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని చెప్పారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1.81 లక్షల కోట్ల తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టి కేసీఆర్ అప్పులు తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ చేసిన నిర్లక్ష్యంతో ప్రతి సంవత్సరం 100 టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యాన్ని దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్‌లు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పట్టించుకోకపోవడంతో ఆ ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు సాగలేదని అన్నారు.

## సచివాలయ నిర్మాణంలో
# భారీ అవినీతి..!

తరువాయి భాగం

అధికారులు తేల్చారు. కొద్ది రోజుల క్రితం సెక్రటేరియట్ నిర్మాణం, ఐటీ పరికరాల కొనుగోళ్లపై విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం ఆదేశించింది. ఈ విచారణలో సెక్రటేరియెట్ నిర్మాణంతో పాటు, ఐటీ పరికరాల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఇప్పటికే ఐటీ పరికరాల కొనుగోళ్లపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. మొత్తం కంప్యూటర్లు, ఫోన్లు, హార్డ్ వేర్, టీవీలు, ఎలక్ట్రానిక్స్ సహా ఐటీ రంగానికి చెందిన అన్నింటికీ కలిపి రూ.325 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపింది. పరికరాల కొనుగోళ్లలో కనీస నిబంధనలు పాటించలేదని తెలిపింది. శాంక్షన్లు లేకుండానే బిల్లులు మంజూరు చేసి.. నిధులు విడుదల చే సినట్లు తెలిపింది. టెండర్లు లేకుండానే నామినేషన్ పద్ధతిలో ఐటీ పరికరాల కొనుగోళ్లకు అంగీకరించారని.. వాటి కొనుగోళ్లకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని తేల్చిచెప్పింది. కొనుగోలు చేసిన పరికరాలనూ మార్కెట్ ధర కంటే ఎక్కువగా వేసినట్లు తెలిపింది. మొదట మొత్తం ఐటీ పనులు చేపట్టేందుకు రూ.180 కోట్లు ఖర్చవుతుందని ఐటీ శాఖ అంచనా వేసింది. అనంతరం 6 నెలల తర్వాత దాన్ని డబుల్ చేసి మరో ప్రతిపాదన పంపింది. దీనిపై ఎలాంటి విచారణ జరపకుండానే అంగీకారం తెలిపినట్లు విజిలెన్స్ తేల్చింది.

**నిర్మాణంలోనూ నాణ్యతా లోపాలు..**

సచివాలయ నిర్మాణంలోనూ పలు నాణ్యతా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ విచారణలో అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి ఆర్అండ్‌బీ శాఖకు నివేదిక అందించారు. ఇటీవల సెక్రటేరియట్ పై కప్పు ఊడిపడ్డ సంగతి తెలిసిందే. దీంతో సచివాలయ నాణ్యతపై నివేదిక ఇవ్వాలని ఆర్అండ్‌బీ శాఖ ఆదేశించింది. ఈ నేపథ్యంలో అధికారులు నిర్మాణం కోసం వాడిన మెటీరియల్‌ను పరిశీలించారు. భవనం పిల్లర్లు, స్లాబ్ మినహా మిగిలిన పరికరాలు అంత నాణ్యమైనవి కావని అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాదాపుగా ఇప్పటివరకు రూ. 500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు ప్రభుత్వం సదరు సంస్థకు నిధులను విడుదల చేసింది. మొత్తం అంచనా రూ. 1500 కోట్ల వరకు ఉంటుందని విజిలెన్స్ తాత్కాలిక రిపోర్టులో పేర్కొంది.

# ఏపీ నీటి దోపిడీని అడ్డుకోండి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి అక్రమంగా నీటిని తరలించకుండా ఏపీని అడ్డుకోవాలని కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ (కేఆర్ఎంబీ) కి బోర్డుకు ఫిర్యాదు చేసింది తెలంగాణ. జలసౌదలో కేఆర్ఎంబీ చైర్మన్ అతుల్ జైన్ ను తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహులు బొజ్జా ఇ.ఎన్.సి అనిల్ కుమార్ తో పాటు నల్లగొండ జిల్లా సి.ఇ అజయ్ కుమార్ లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా వాదనలు వినిపించారు.ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలు అక్రమ వినియోగంపై సమగ్రంగా వివరించారు .వాటాను మించి నీటి వినియోగాన్ని వాడుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కట్టడి చెయ్యాలని కేఆర్ఎంబీని కోరారు. శ్రీశైలంతో పాటు నాగార్జున సాగర్ నుండి నిబంధనలను ఉల్లంఘించి తరలించుకు పోతున్న నీటిని తక్షణమే నిలిపివేయాలని ఆయన కోరారు. కేఆర్ఎంబీ రికార్డుల ప్రకారమే ఏపీ తనకున్న హక్కులను మించి నీటిని వినియోగించుకుందని చెప్పారు. ఉమ్మడి జలాశయాల నుండి ఏకపక్షంగా నీటిని తరలించుకుని పోయే హక్కు ఆంధ్రప్రదేశ్ కు ఎక్కడిదని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేగాకుండా 2025 మే వరకు గాను తెలంగాణా రాష్ట్రానికి త్రాగునీరు, సాగునీరు కింద 116 టీఎంసీల నీటి అవసరాన్ని ఆయన వివరంగా చైర్మన్ కు వివరించారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన బోర్డు పట్టించుకోకపోవడంతోనే ఇప్పుడు ఈ సమస్య జఠిలంగా మారిందని చెప్పారు రాహుల్ బొజ్జా.

# సీఎం చేతిలో అవినీతి ఐఏఎస్‌ల చిట్టా

తరువాయి భాగం

చేరవేస్తున్నారన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి వద్ద అవినీతి అధికారుల చిట్టా ఉందని, ఆయన ఎప్పటికప్పుడు సమీక్షలు చేపడుతూ.. అలాంటి వారిని బదిలీ చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారంటున్న బండి సంజయ్.. ముందు ఆయన బండిలో ఎమ్మెల్యేలు, నాయకులు ఉన్నారా? లేదా? చూసుకుంటే మంచిదన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులూ వచ్చి తమ సీఎంను అప్పుడప్పుడు కలిసి వెళుతుంటారని గుర్తు చేశారు. లిక్కర్ స్కామ్‌లో కవితకు బెయిల్ ఇప్పించినందుకే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీ పెట్టకుండా బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో చెట్ల సంతోష్‌రావు.. రూ.10విలువైన మొక్కను రూ.50కి కొనిపించి రూ.కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. రాజలింగమూర్తి హత్యలో పోలీసు వైఫల్యం ఉందని, ఆయనకు ప్రాణహాని ఉందన్నప్పుడు ముందస్తుగా రక్షణ కల్పించాల్సిందని అభిప్రాయపడ్డారు.

## రాజలింగమూర్తి చనిపోయాక
# విచారణ ఎలా సాధ్యం?

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మేడిగడ్డ కుంగుబాటుపై దర్యాప్తు జరపాలంటూ ఫిర్యాదు దాఖలు చేసిన రాజలింగమూర్తి మృతిచెందిన నేపథ్యంలో అది ఎలా విచారణార్హమంటూ హైకోర్టు శుక్రవారం ప్రశ్నించింది. ఫిర్యాదులోని అంశాలపై ఎవరు వాంగ్మూలం ఇస్తారని అడిగింది. ఫిర్యాదుదారు చనిపోయినా విచారణ జరపవచ్చని, గడువు ఇస్తే వాదనలు వినిపిస్తానని న్యాయవాది చెప్పడంతో హైకోర్టు విచారణను 24కు వాయిదా వేసింది. మేడిగడ్డ కుంగుబాటుపై ప్రైవేటు ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు కొట్టివేయగా రివిజన్‌పై విచారణ చేపట్టాలన్న జయశంకర్ భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి నిర్ణయాన్ని సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం మరోసారి విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారు నాగవెల్లి రాజలింగమూర్తి మృతిచెందారంటూ న్యాయవాది చెప్పగా న్యాయమూర్తి స్పందిస్తూ.. ఇక విచారణకు ఏం మిగిలిందని ప్రశ్నించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఇది విస్తృత ప్రజాప్రయోజనాలకు చెందిన అంశమని, రూ.1.30 లక్షల కోట్ల దుర్వినియోగం జరిగిందని, ఇప్పటికీ ఫిర్యాదుపై విచారణ కొనసాగించవచ్చని తెలిపారు. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఫిర్యాదులోని పూర్వాపరాల్లోకి వెళ్లవద్దని, ఎలా విచారణార్హమో మాత్రమే చెప్పాలన్నారు. రాజలింగమూర్తి మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేస్తే పరిధి లేదంటూ కొట్టివేసిందని, దానిపై రివిజన్ దాఖలు చేయగా జిల్లా జడ్జి విచారణకు అనుమతించారన్నారు. జిల్లా జడ్జి నిర్ణయాన్ని తాము సమర్థించినా ఫిర్యాదుదారు మృతిచెందిన పక్షంలో విచారణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఫిర్యాదులోని అంశాలపై రాజలింగమూర్తి వాంగ్మూలం ఇవ్వాల్సి ఉందన్నారు. పీపీ వాదనలు వినిపిస్తూ.. సీఆర్‌పీసీ సెక్షన్ 256 ప్రకారం విచారణ జరపవచ్చన్నారు. న్యాయమూర్తి స్పందిస్తూ.. అది ఫిర్యాదుదారు హాజరు మినహాయింపునకు సంబంధించినది, ఇక్కడ వర్తించదని స్పష్టం చేశారు. ప్రజాప్రయోజనం అనుకుంటే రాష్ట్రంలో రాజలింగమూర్తి ఒక్కరే లేరని, 4 కోట్ల మందిలో ఎవరో ఒకరు మళ్లీ ఫిర్యాదు దాఖలు చేస్తారని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ ఫిర్యాదుపై విచారించవచ్చని, దానికి సంబంధించిన వివరాలు సమర్పిస్తామని పీపీ చెప్పడంతో న్యాయమూర్తి విచారణను 24కు వాయిదా వేశారు.

## దమ్ముంటే.. చర్చకు రండి..
# ప్లేస్ ఏదైనా నేను సిద్ధం



తరువాయి భాగం

మన దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చింది లేదు... పేదలకు ఇచ్చింది లేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఈ పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? అని ప్రశ్నించారు. మోదీ, బీజేపీ ఇచ్చిన హామీలపై చర్చకు ప్రధాన మంత్రి బంట్రోతులు వస్తారా లేక ఆయనే లెక్క చెబుతారా? అని నిలదీశారు. తెలంగాణలో కేసీఆర్ ఒక రకంగా మోసం చేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ మరో రకంగా చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

పది సంవత్సరాలు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే ఏనాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదని విమర్శించారు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదని రేవంత్ ఆరోపించారు. నెట్టెంపాడు, భీమ, సంగంబండం, కోయిల్‌సాగర్,కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పది సంవత్సరాల్లో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ ఏపీ సీఎం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదని తెలిపారు. వైఎస్సార్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా.. ఏ ఊర్లో మేం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామో ఆ ఊర్లో మేం పోటీ చేస్తాం.. ఏ ఊర్లో మీరు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో అక్కడే మీరు పోటీచేయాలని సీఎం రేవంత్ అన్నారు.

పది సంవత్సరాల్లో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారని, పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దని సూచించారు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బీసీ కులగణన నిర్వహించామని.. ముప్పై ఏళ్లుగా పరిష్కారం కాని ఎస్సీ ఉపకులాల సమస్యకు పరిష్కారం చూపామని.. ఇవన్నీ కేసీఆర్ కళ్లకు కనిపించడం లేదా? అని రేవంత్ ప్రశ్నించారు. 'పాలమూరు పచ్చగా కనబడితే వాళ్ల కండ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు.. మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే వాళ్లు కండల్లో నిప్పులు పోసుకుంటున్నారు వాళ్ళ కడుపులు మండుతున్నాయ్.. మీరు బాధపడొద్దు కన్నీరు పెట్టుకోవద్దు.. ప్రభుత్వం నుంచి నిధులు ఇచ్చి పాలమూరును అభివృద్ధి చేసుకుందాం.. నష్టపరిహారం ఇచ్చి ఉద్దండాపూర్ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాది.. కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని బయలుదేరి మనపై కుట్రలు చేస్తున్నారు.. వారికి మీరు సరైన గుణపాఠం చెప్పాలి.. పనులు చేసే బాధ్యత నాది.. నన్ను కాపాడుకునే బాధ్యత మీది..' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

పేదవాడి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని గుర్తు చేశారు.

## ఎల్‌ఆర్ఎస్ పేరుతో
# రూ.50 వేల కోట్ల దోపిడీకి ప్లాన్

తరువాయి భాగం

ఆయన దమ్ముంటే కేంద్ర బడ్జెట్ మీద బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయలన్నారు. కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలుగా పేర్కొన్నారు. బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ వీడియోను బండి సంజయ్ విడుదల చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట డబ్బులు ఎవరూ చెల్లించొద్దని సూచించారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలని చూస్తున్నారో చెప్పాలని మండిపడ్డారు. గత ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క మాట్లాడిన వీడియోలను కూడా బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. ఇచ్చిన మాట ప్రకారం.. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందేనని అన్నారు.

నిరుద్యోగ భృతి కింద యువతకు నెలకు రూ.4 వేలు ఇస్తామని చెప్పారని, ఈ 14 నెలలకు ఒక్కో నిరుద్యోగికి ప్రభుత్వం రూ.56 వేలు బాకీ ఉందని చెప్పారు. 317 జీవోను సవరించి ఉద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి కమిటీతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. బీసీ జాబితాలో ముస్లింలను ఎలా కలుపుతారని ప్రశ్నించారు. 42 శాతంలో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు పోతే బీసీలకు మిగిలేది 32 శాతమేనన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించిన నిధులపై బహిరంగచర్చకు సిద్ధమని సంజయ్ పేర్కొన్నారు. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు మాట తప్పారని ఆరోపించారు.

# రేవంత్ ఇంట్లోనైనా చర్చకు ఓకే

తరువాయి భాగం

వస్తానన్నారు. కొడంగల్ అయినా.. రేవంత్ రెడ్డి ఇంట్లో అయినా చర్చకు సిద్ధమన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతోపాటు అన్ని అంశాలపైనా చర్చ చేద్దామంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు ప్రతి సవాల్ విసిరారు. నిందలు వేయడం మాని నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని రేవంత్ సర్కారుకు సూచించారు. అబద్ధాల కోసం కాకుండా పది మందికి ఉపయోగపడేలా పాలన అందించడానికి ప్రయత్నించాలని హితవు పలికారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అలవాటైన పైశాచిక భాషలో పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకుపోతుంటే ఆపడం చేతకాక.. తమపై విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. పాలమూరును ఎడారిగా మార్చిన తెలుగుదేశం, కాంగ్రెస్‌లతో అంటకాగి తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు విమర్శించారు. 14 నెలల్లో ఒక్క చెక్ డ్యాం కూడా కట్టని వారు కేసీఆర్ గురించి మాట్లాడతారా? అని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టుల ను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి.. కాంగ్రెస్ పాలనలో వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్ అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. మరోవైపు తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల గురించి హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు.

# మహిళలకు ఏడాదికి రెండు చీరలు!

తరువాయి భాగం



పండుగపూట ఇంటికి వస్తే ఎలాంటి మంచి చీరను పెడతామో అలాంటి నాణ్యతతో కూడిన చీరలను ఇస్తామని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లాలోని అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని విమర్శించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింతగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో 67 లక్షల మంది ఉన్నట్లు చెప్పారు. ఈ సభ్యులకు ఇక నుంచి రూ. 1,000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు చీరలు ఇస్తామని వెల్లడించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దీనిని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత ప్రతి జిల్లాలో ఒకచోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలోనే తొలిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందన్నారు. మరోవైపు.. అంబానీ, అదానీలు పోటీపడే సోలార్ ప్రాజెక్టుల్లో మహిళలను ప్రోత్సహిస్తామని చెప్పుకొచ్చారు. మహిళలు వ్యాపారంలో వేగంగా ఎదిగేలా వారిని ప్రోత్సహిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పాఠశాలల నిర్వహణ బాగుండేలా మహిళలు చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో వసతులు సరిగ్గా లేకపోయినా, ఉపాధ్యాయులు లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నిధులను ప్రభుత్వం ఇస్తుందని, నిర్వహణ మాత్రం మహిళలదే బాధ్యత అన్నారు. నిధులు ఇచ్చినా నిర్వహణ లేకపోతే ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

# కొవిడ్ తరహాలో చైనాలో కొత్త వైరస్

- **'హెచ్‌కేయూ5-కొవ్-2'గా నామకరణం**
- **గబ్బిలాల్లో గుర్తించిన పరిశోధకులు..**
- **మనుషులకూ వ్యాపిస్తుందని ప్రకటన**

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

చైనాకు చెందిన పరిశోధకులు ఓ కొత్త రకమైన కరోనా వైరస్‌ను గుర్తించారు. గబ్బిలాల్లో గుర్తించిన ఈ కొత్త వైరస్‌ను హెచ్‌కేయూ5కోవ్2గా పిలుస్తున్నారు. కొవిడ్19కు కారణమైన సార్స్‌కోవ్2ను ఈ వైరస్ పోలి ఉందని, మనుషులకు సైతం ఇది సోకగలదని తేల్చారు. గబ్బిలాల్లో వైరస్‌లపై అధ్యయనాలతో 'బ్యాట్‌వుమన్'గా ప్రాచుర్యం పొందిన షి జెంగ్లీ అనే వైరాలజిస్ట్ నేతృత్వంలోని పరిశోధకులు ఈ వైరస్‌ను గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలు 'సెల్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ వైరస్ మెర్బెకోవైరస్ ఉప రకానికి చెందినదని, ఇందులో మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ (మెర్స్) వైరస్ కూడా ఉందని పరిశోధకులు తెలిపారు. ఇది హాంకాంగ్‌లోని జపనీస్ పిపిస్ట్రెల్ గబ్బిలాల్లో మొదటిసారి గుర్తించిన హెచ్‌కేయూ5 కరోనా వైరస్ శ్రేణికి చెందినదని చెప్పారు. ఈ వైరస్ మనుషులకు నేరుగా లేదా ఇతర జీవాల ద్వారా సోకే ముప్పు ఉందని హెచ్చరించారు. అయితే, కొవిడ్19కు కారణమైన సార్స్‌కోవ్2 కంటే దీని ప్రభావం తక్కువే ఉంటుందని వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
22.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3
vishalabharathi Telugu Daily





## 'పేదల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

స్వయం ఉపాధితో వ్యాపారాభివృద్ధి చేసుకునేలా పేదలను ప్రోత్సహించడమే భారత్ కేర్ వాస్తు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఊంచి ఉడాన్ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశమని ఆ సంస్థ నేషనల్ క్రెడిట్ హెడ్ మురళిదారా పేర్కొన్నారు. ఇందులో భాగంగా 42మంది లబ్దిదారులకు వ్యాపార సాధన కిట్లను అందజేశారు. బ్యూటీ ఎక్విప్‌మెంట్, టైలరింగ్ మెషిన్లు, ప్రింటర్లు, మైక్రోవేవ్ వంటి పరికరాలను అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సాధన కిట్ల ద్వారా తమ వ్యాపారాలను ప్రారంభించేందుకు, విస్తరించేందుకు అవకాశం ఉందన్నారు. లబ్ధిదారులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడమే మా లక్ష్యమన్నారు. ఆర్థిక స్వావలంభన, నైపుణ్యాభివృద్ధి అనేది సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. ఊంచి ఉడాన్ ప్రోగ్రామ్ సహకారంతో పేదలు వ్యాపార కలలను నిజం చేసుకునే అవకాశం లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ కేర్ వాస్తు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ హెచ్ఆర్ విభాగం ప్రతినిధి సుష్మ, స్వప్న,క్రెడిట్ మేనేజర్ వర్షారెడ్డి, భారత్ కేర్ లిమిటెడ్ ప్రతినిధి గుంజన్, సందీప్, చిరంజీవి, పలువురు ముఖ్య కోఆర్డినేటర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత



**బాల్కొండ,విశాలభారతి:**

భీమ్‌గల్ మండల కేంద్రానికి చెందిన పి.ప్రేమల తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతూ చికిత్స కొరకు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో వైద్య ఖర్చుల కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. వెంటనే ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1లక్ష 25 వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

- ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తాజా మాజీ మున్సిపల్ పాలకవర్గాలకు ఘన సన్మానం





**పటాన్ చెరు,విశాలభారతి:**

ప్రజాస్వామ్యంలో పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని.. సమయం వచ్చినప్పుడు ప్రజలే తిరిగి అవకాశం ఇస్తారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీల తాజా మాజీ పాలకవర్గాలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల కాలంలో నూతనంగా ఏర్పడిన అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుని అభివృద్ధికి ప్రత్యేకగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రతి పాలకవర్గ సభ్యుడు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందున్నారని అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే పంథాలో కొనసాగాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, తొంట అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు దేవానందం, రవీందర్ రెడ్డి, యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సోమిరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, పాండు, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'ప్రజలు ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలు తమ ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి, అభివృద్ధికి తోడ్పానందించాలని తెలంగాణ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య సూచించారు. తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘానికి చెందిన 10 ఆస్తులకు సంబంధించి రూ.8,66,604లను మున్సిపల్ అధికారులకు సత్తయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఆస్తి పన్నులను విధిగా చెల్లిస్తేనే అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సెక్రటరీ వై.రాందాస్, మున్సిపల్ ఆర్వో శ్రీనివాస్, సిబ్బంది ప్రశాంత్, మంజుల పాల్గొన్నారు.





# దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- ఇస్నాపూర్ లో పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవం
- హాజరైన శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి

**పటాన్ చెరు,విశాలభారతి**

దేవాలయాల నిర్మాణంతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ నెలకొంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో నీలం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మాధవానంద సరస్వతి హాజరై భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈ సంధర్భంగా నీలం మధు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి నుంచి బయట పడటానికి ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆలయాల నిర్మాణానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి, మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మన్నె రాఘవేందర్, ఊళ్ళ శంకర్, పెంటయ్య, యాదగిరి, రవి, రాజు, మణికంఠ, పాండు, వి నారాయణ రెడ్డి, అశోక్, పాండు, సుధాకర్, ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఎన్నికయ్యారు. జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవమైంది. స్టాండింగ్ కమిటీ మెంబర్ కోసం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ నామినేషన్ దాఖలు చేశారు. జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం కావడంతో కార్పొరేటర్ పుష్ప స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు అవకాశం లభించడం సంతోషంగా ఉందని చెప్పారు. తనపై నమ్మకంతో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రామచంద్రపురం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు.



## మహిళా హెల్ప్ లైన్ 181 కాల్ చేయండి

- బాధిత మహిళలకు సహాయం అందించండి.

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని కొప్పూర్ గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఖీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడ్మిన్ హైమావతి, సఖి సెంటర్ కేస్ వర్కర్ అనూష సఖి సేవలను వివరించారు. ముఖ్యంగా మహిళలు గృహహింస, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుండి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. 24 గం.లు 181 మహిళ హెల్ప్ లైన్ పని చేస్తుందని, అదేవిధంగా 08702452112, 738298308 లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు రక్షణ సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవానంద్, విఓఏ అరుణ, ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్ మెంబర్స్ పాల్గొన్నారు.



## దొంగల హల్‌చల్

- ఒకే రోజు రెండు ఊర్లలో దొంగతనం

**గరిడేపల్లి,విశాలభారతి;**

దొంగల హల్‌చల్ ఒకే రోజు రెండు ఊర్లలో దొంగతనం చేసిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అప్పనపేట గ్రామానికి చెందిన సోమగాని లక్ష్మి ఇంట్లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి ఇంటి వెనుక నుంచి లోపలకి వెళ్లి ఇంటి తాళం,బీరువా పగలగొట్టి 17 గ్రాముల బంగారం,10 తులాల వెండి పట్టీలు,50 వేల రూపాయలు నగదు అలాగే గడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్ణం నాగేష్ ఇంట్లో రెండు తులాల బంగారం మరియు కోన శ్రీను ఇంట్లో 36000 రూపాయల నగదు అపహరించుకుపోయారు. మ్యారేజి మరియు వారి జాబ్స్ ముగించుకొని కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవడంతో అసలు విషయం తెలిసింది.దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలంలో పరిశీలించారు. ఒకే రోజు రెండు చోట్ల దొంగతనాలు జరగడంతో మండల ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ సూచిస్తున్నారు.విలువైన బంగారు నగలు,నగదు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## క్రేన్ కూలిన ఘటనలో మరో "కూలీ" మృతి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఈనెల 20వ తేదీన వ్యవసాయ బావిలో క్రేన్ కూలిన ఘటనలో మరో కూలీ తీవ్రంగా గాయపడిన వేల్పుల వెంకటయ్య (52) వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం మేరకు గట్లనర్సింగాపూర్ గ్రామంలోని ఏడు మేకల సంపత్ కు చెందిన వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు గండికోట ఎల్లయ్య యజమానితో ఒప్పందం కుదుర్చుకోగా, ఘటన జరిగిన రోజు ఆయన మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వెంకటయ్యను అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వల్లెపు వెంకటయ్య శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.



# కేజీబీవీనీ తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్..

**బాల్కొండ,విశాలభారతి:** భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలలో చదువుతున్న బాలికల విద్యాభివృద్ధిని స్వయంగా పరిశీలించారు.వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. వార్షిక పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. తర్వాత తరగతి గదులను,వంట గదిని,స్టోర్ రూమ్ పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు.మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.బాత్రూంలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ వెంట మున్సిపల్ ఏఈ శ్రీకుమార్ హాస్టల్ సిబ్బంది అధికారులు ఉన్నారు.



# గురుశిష్యుల బంధం మహోన్నతమైనది

**బాల్కొండ,విశాలభారతి:** భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200910 ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థులు దశ గౌడ్ ఫామ్ హౌస్ ని వేదికగా చేసుకొని 15 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యులతో సహా ఆత్మీయంగా కలుసుకున్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయుడు అశోక్,ఉపాధ్యాయులు ప్రవళిక, ప్రేమలత, దేవానంద్,రవి,శోభ,గీత,మోహన్,సురేందర్, శ్రీనివాస్, గణేష్,శ్రీధర్,అనిల్ కుమార్, ధర్మపురి,మహేందర్,సంజీవ్,మోహన్ లకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అశోక్,ఉపాధ్యాయులు మాట్లాడుతూ 15 సంవత్సరాలు తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుంచుకోవడం సంతోషకరం అని అన్నారు.గురు శిష్య బంధం కుటుంబ బంధం కన్నా మహోన్నమైనది అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగి సాహిత్య, సాంస్కృతిక,సాంఘిక,రాజకీయ, జర్నలిస్ట్,సామాజిక సేవ,సకల రంగాలలో సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించి,కష్టాల్లో ఆపద్బాంధవులుగా నిలవాలని కాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి అప్పటి జ్ఞపకలను గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు కలిసిమెలిసి డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సయ్యద్ అత్తరుద్దీన్, తూర్పు బాలకృష్ణ,ప్రశాంత్, సుఖేష్, నరేష్, వికాస్, భాను, వివేకానంద్, శ్యామ్,వంశీ,కార్తీక్,మధు, సౌమ్య,గంగాలక్ష్మి, అనూష,సింధు,ప్రవళిక,జ్యోతి,ప్రసన్న,అపర్ణ,అమూల్య,సోనీ,సౌందర్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

**బాల్కొండ,విశాలభారతి:** భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలో కెవికె రుద్రూరుశాస్త్రవేత్తల బృందం పర్యటించారు.గ్రామంలోని రైతుల అబ్యార్థన మేరకు పంట పొలాలను శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు.ఈ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ రాజ్ కుమార్, శ్వేత, స్వప్న, గ్రామ రైతులు,మండల వ్యవసాయ అధికారి లావణ్య,ఏఈఓ పాల్గొన్నారు.






# సీఎంలు మారారు గానీ పాలనలో మారలేదు

- హామీల అమలులో చతికిలపడ్డ కాంగ్రెస్ సర్కార్
- మెదక్‌లో టీచర్లతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

**మెదక్,విశాలభారతి:** సీఎంలు మారారేగానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో మెదక్ బిజెపి జిల్లా శాఖ నిర్వహించిన ఉపాధ్యాయ పట్టభద్రుల ఓటర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి సతీమణి గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు ఇన్చార్జులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పట్టభద్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలన్నారు. మేధావులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో చతికిలపడిరదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి రూ. 4వేలు, మహిళలకు రూ. 2500, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని కేంద్ర మంత్రి విమర్శించారు.

**దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి**

తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలు, అహంకారపూరిత చర్యలు, అధికార దుర్వినియోగం తప్ప ఇరు ప్రభుత్వాల పాలనలో మార్పు ఏమీ లేదన్నారు. మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటుంబాల్లోనే వచ్చిందని విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

**ప్రజాతీర్పు బీజేపీ వైపే..**

ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో తమ పార్టీకి మరింత మద్దతు లభిస్తుందని దీంతో మరింత బలపడి ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమబాటలో పయనిస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



# కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ

**నేరేడుచర్ల, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ నియమితులయ్యారు. గురువారం హుజూర్నగర్ లోని పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా తన నియామక ఉత్తర్వులను అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన తోటి మహిళలను చైతన్యపరచి, పార్టీ సూచనలతో ముందుకెళ్తామన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు అనురాధ, మరియు పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**పాలకీడు, విశాలభారతి:** ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేయాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జడ్పీహెచ్ఎస్ పాలకవీడు పాఠశాల లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యాసరచన,ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమా, నరేష్, నాగరాజు, నర్సోజి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్లె పల్లెనా పట్టభద్రులను కలుస్తున్న ట్రస్మా నాయకులు

**విశాలభారతి,భీమదేవరపల్లి:** ఎమ్మెల్సీ పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు పల్లె పల్లెనా పట్టభద్రులను కలుస్తూ, శేఖర్ రావు గెలుపు కొరకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ, మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగర, రత్నగిరి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల మండల కన్వీనర్ బేర యాదగిరి, చెప్యాల గోపాల్ రెడ్డి, కొండబత్తిని రాజేశం, మల్లేశం, అచ్చ అశోక్, పెగడపల్లి రమేష్ పాల్గొన్నారు.

# మాతృభాషను మరువద్దు



**తొర్రూరు, విశాలభారతి:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాట్ల గ్రామం లోని ఎంపీపీఎస్ పాఠశాలలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన విద్యార్థులకు తెలుగు ప్రాముఖ్యతను వివరిస్తూ చింతల సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు తెలుగు కాపీ రైటింగ్ బుక్స్, పలకలను అందజేశారు. తెలుగు పదాలను విద్యార్థులకు నేర్పించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ , రామయ్య , ఉపాధ్యాయులు షేక్ పాషా, అనిత,రవీందర్ కవిత,అపర్ణ, అంగన్వాడి టీచర్ కమలమ్మ పాల్గొన్నారు.



# ఈ రోడ్డుని బాగు చేసే వారే లేరా..?

- సమీపిస్తున్న శివరాత్రి, అధ్వానంగా తయారైన రహదారి
- గోతులను పూడ్చే ఆలోచన కూడా అధికారులకు చేయటం లేదు

**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు వెళ్లేందుకు ఉన్న ఏకైక మార్గం ఇదే. నిత్యం ఈ రోడ్డు గుండా వందల సంఖ్యలో వాహనాలు ప్రయణిస్తుంటాయి. చదువులు, వ్యాపారాలు, ఉద్యోగాలు ఇలా రకరకాల కారణాలతో మణుగూరుకు వేలాది మంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు అయితే ఇప్పుడు ఈ దారి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తోంది. తాజాగా ఏర్పడిన గుంతలతో ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. గత కొద్దిరోజుల క్రితం మిషన్ భగీరథ పైపుల కోసం అలాగే వదిలేసారు దీంతో నీళ్లు లీక్ అయ్యి ఈ రోడ్డు గుంతలమయం అయ్యింది. ఈ రోడ్డును ఎప్పటికప్పుడు బాగు చేయాల్సిన బాధ్యత మణుగూరు మున్సిపల్ వాళ్ళది. కానీ ఇప్పటి వరకు వాళ్లు ఈ రోడ్డును పట్టించుకోలేదు. మణుగూరు అంటే గుర్తుకొచ్చేది శివాలయం, ఇక నాలుగు రోజులలో శివరాత్రి సమీపిస్తుంది మణుగూరు ప్రధాన రహదారి ఈ రహదారి వెంట నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. శివరాత్రి రోజున ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో ఈ రహదారి వెంటే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. ఈ రహదారి కొన్ని రోజులుగా అధ్వానంగా తయారైంది ఈ రహదారి గురించి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అధికారులు సైతం ఈ సమస్యపై దృష్టి సారించి, సత్వరమే రోడ్డు బాగు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
22.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily

## కుంభమేళా ఆదాయం రూ.3లక్షల కోట్లు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:దేశ, విదేశాల నుంచి వస్తున్న యాత్రికులతో మహాకుంభమేళాలో వాణిజ్యం పెరుగుతోంది. యాత్రికులు చేసే ఖర్చులు వల్ల ఉత్తర్‌ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు రూ.3లక్షల కోట్లు సమకూరుతాయని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో తెలిపారు. మహాశివరాత్రి వరకూ కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్య 60 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. యూపీ ప్రభుత్వం మహాకుంభ మేళాను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యాత్రికుల రద్దీ దృష్ట్యా ప్రయాగ్ రాజ్‌లో భద్రతా ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా 2030 నాటికి దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకం 10 కోట్ల మందికిపైగా ఉపాధి కల్పిస్తుందని పలు నివేదికలు చెబుతున్నాయి.

# GENERAL NEWS



## ఇష్టంతో చదివితేనే పరీక్షల్లో మంచి ఫలితాలు

**- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి**

**అడ్డగూడూర్, విశాలభారతి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తన సొంత డబ్బులతో శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ తాను బాల్యంలో చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో పదో తరగతిలో క్లాస్ మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి 2500 రూపాయలు , సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.1500, థర్డ్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.1000 నగదు బహుమతి అందిస్తానని ప్రకటించారు. క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు,మహేష్, యు నరేందర్, బి లక్ష్మణ్, ఏన్, వెంకటేష్,జోసెఫ్, స్వప్న, కళ్యాణి,మరియు ఈ కార్యక్రమం లో అడ్డగూడూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పరిగల సత్యనారాయణ, తుప్పతి లక్ష్మి నారాయణ, అడ్డగూడూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు వృత్తికి మరింత వన్నె తేవాలి

**- కూకట్పల్లి బార్ అసోసియేషన్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు కూకట్పల్లి అధ్యక్షుడిగా నియమితులైన నిమ్మల శ్రీనివాస్ ను కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈ.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్లో న్యాయ వ్యవస్థ ప్రధాన భాగం అయితే మీడియా వ్యవస్థ మరో భాగమని, బాధితుల పక్షాన న్యాయవాదులు ఏ విధంగా అయితే బాధితుల హక్కుల కోసం వాదించి న్యాయం ఇస్తారో, అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం నిమ్మల శ్రీనివాస్ వారి సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేయాలన్నారు. ఇటు న్యాయవాది వృత్తితో పాటు జర్నలిస్టు వృత్తికి మరింత వన్నె తేవాలని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.గోవర్ధన్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, అఖిలేష్ ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజ్, జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా , మహిళా న్యాయవాద ప్రతినిధి సదాలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు పరమేష్ గౌడ్, శ్రీనివాస్ సింగ్,ల తో పాటు పలువురు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



కొమరయ్యకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు



కొమరయ్యను గెలిపించాలని సిద్దిపేటలో ప్రచారం

# ఓటు మీది.. బాధ్యత నాది



- ఉద్యోగ విరమణ ప్రయోజనాలు నేటికీ అందకపోవడం దారుణం
- పీఆర్సీ, డీఏ, జీపీఎఫ్ సహా మెడికల్, సరెండర్ బిల్స్ వచ్చేలా పోరాడుతా
- ఎమ్మెల్సీగా అవకాశమివ్వండి.. అన్నింటిపై కొట్లాడతా
- బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య హామీ

**హైదరాబాద్,విశాలభారతి:** ఎమ్మెల్సీగా తనకు ఒక్క చాన్స్ ఇస్తే ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై మండలిలో గళమెత్తుతానని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. జులై 2023 నుంచి అమల్లోకి రావాల్సిన కొత్త పీఆర్సీపై రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్ డీఏలు, పీఆర్సీ, బకాయిబిల్లుల పరిష్కారానికి కృషి చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేశాయని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న టీచర్లకు ధన్యవాదాలు తెలిపిన మల్క కొమరయ్య.. ఎమ్మెల్సీగా గెలిపిస్తే మండలిలో టీచర్ల సమస్యలపై కచ్చితంగా సర్కారుతో పోరాడుతానని హామీ ఇచ్చారు.

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నిధులు ఇవ్వాలి..**

ప్రభుత్వ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను, విద్యా రంగంలో పేరుకుపోతున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. జీపీఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ లు, సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో.. ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని, రెండేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇంకా అందకపోవడం దారుణమని అన్నారు. సకాలంలో అందాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇన్ టైంలో అందక తీవ్ర మానసిక ఆందోళన గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలన్నారు.

**పీఆర్సీ విషయంలో తీవ్ర నష్టం..**

జులై 2023 నుంచి అమల్లోకి రావాల్సిన కొత్త పీఆర్సీ ఇప్పటివరకు రాలేదని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గుర్తుచేశారు. తెలంగాణ తొలి పీఆర్సీ సందర్భంగా గత ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని, 33 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించకుండా మొండిచెయ్యి చూపిందన్నారు. పే రివిజన్ కమిషన్ చేసిన.. శిశు సంరక్షణ సెలవులు పెంపు, 20 ఏండ్ల సర్వీస్‌కే పూర్తి పెన్షన్, అలవెన్సుల పెంపు వంటి కీలక సిఫారసులను గత సర్కారు అమలు చేయలేదని మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, వీటిపై మండలిలో బలంగా కొట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చెల్లిస్తున్న ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్ఏ)లో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మూలవేతనంపై 10 శాతం, గరిష్టంగా రూ.8000 రిమోట్ అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖల్లోని ఉద్యోగులకు ఏటా 30 సంపాదిత సెలవులు మంజూరు చేస్తూ, టీచర్లకు వెకేషన్ డిపార్ట్‌మెంట్ అని ముద్రవేసి కేవలం ఆరు మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు. వాటిని పదకొండుకి పెంచేందుకు కృషి చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. నగదు రహిత వైద్యానికి గత ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి కూడా పథకాన్ని అమలు చేయలేదని, సత్వరం క్యాష్‌లెస్ ట్రీట్ మెంట్ విధివిధానాలు ఖరారు చేసి అమల్లోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల దృష్ట్యా కనీసం 40 శాతం ఫిట్మెంట్ ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహా చాలా రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుంచే రూ.20 లక్షలు రిటైర్మెంట్ గ్రాట్యుటీ చెల్లిస్తుంటే.. తెలంగాణలో కేవలం రూ.16 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, ఈ మొత్తాన్ని రూ.28 లక్షలకు పెంచాలని మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, అధ్యాపకులు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. మండలిలో వారి సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన వెల్లడించారు.




## అర్హత లేని ఆసుపత్రి సీజ్

- అర్హత లేకుండా వైద్యం చేస్తే చర్యలు తప్పవు
- డాక్టర్ కోటాచలం డిఎంఎచ్ ఓ

సూర్యాపేట, విశాలభారతి: అనుమతులు, అర్హతలు లేకుండా వైద్యం చేస్తే చట్టమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం నేరేడుచర్ల లోని స్టార్ హాస్పిటల్, హుజూర్నగర్ కేంద్రంలోని గత కొంతకాలంగా డాక్టర్ గా చలమణి అవుతూ,అనుమతులు లేని బోర్డుతో ఆసుపత్రి నిర్వహిస్తూ,ఎలాంటి ఉన్నతమైన అర్హత లేకున్నా, అర్హతకు మించి వైద్యం చేస్తున్న బాబు క్లినిక్ ని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం టీమ్ తొ కలిసి సందర్శించారు. క్లినిక్ లో గ్లూకోజ్ ఎక్కిస్తూ, ఎక్కువ మోతాదులో స్టెరాయిడ్స్ వాడుతున్నట్లు గుర్తించి, నిర్ధారించి,బాబు క్లినిక్ ను మూసివేయడం జరిగిందన్నారు. ఆర్ఎంపీలు ఎక్కడైనా ఇలాంటి అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్నట్లు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేదిలేదని,వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరయ్య,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలి

**తొర్రూరు, విశాలభారతి:** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు కోరుతూ తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో మోసపూరితంగా అమలు కానీ హామీలను ఇచ్చి రేవంత్ సర్కారు ఉపాధ్యాయ వర్గాలకు కూడా డీఎలు, పీఆర్సీ,జీవోల పేరుతో హామీలను గుప్పించి అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు ఇంత వరకూ ఆ హామీ గురించి ఆలోచన కూడా చేయడం లేదని మరోవైపు 317జీవో కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటే బండి సంజయ్ బీజేపీ పార్టీ అండగా ఉండి పోరాటం చేసి జైలు జీవితాన్ని కూడా గడిపి ఉపాధ్యాయ వర్గాలకు మద్దతు గా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్లో 12 లక్షల వరకూ ఇన్ కం టాక్స్ రద్దు చేసి వేతన జీవులకు ఊరట కలిగించారని ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపి మోదీకి కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయ రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, జనగామ, మానుకోట జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్,వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు ఎస్ శివరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆటోల్లో ప్రయాణించే వారికి భరోసా కల్పించటమే పోలీసుల లక్ష్యం

**- అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి**

**మణుగూరు, విశాలభారతి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ఆటోల యజమానుల నుంచి అవసరమైన డాక్యుమెంట్ల సమాచారం సేకరించి డిజిటలైజేషన్ చేసిన సమాచార యాప్ స్టిక్కర్లను ఆటో డ్రైవర్ వెనకాల అంటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు పోలీసు యంత్రాంగం పని చేస్తున్నదని, మండలంలో ఆటోలో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించొద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనకాల అంటించిన స్టిక్కర్‌ను ఫొటో తీసి పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫొటోను పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు, రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లు అధిక మొత్తం వసూలు చేసిన మార్గమధ్యంలో వదిలేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ షేక్ సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
22.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# ఆదివాసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు

- **ఆదివాసి సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్య దొర డిమాండ్**

**మణుగూరు, విశాలభారతి:**
భూ నిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని ఆదివాసి సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్య దొర డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ ప్రజాదర్బార్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీ టీ పి ఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన ఆదివాసీలకు 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు గత ప్రభుత్వం కే సీ ఆర్ నాయకత్వంలో ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగినది అన్నారు. గిరిజన భూములపై గిరిజనేతరులకు కాస్తు లో ఉన్నట్లు తప్పుడు రికార్డులు సృష్టించి గ్రామస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు ప్రభుత్వం కేటాయించిన భూమి ఖరీదు మొత్తం సొమ్ము రూపాయలు 400 కోట్లు దిగమింగినారు అని తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులను శిక్షించి నష్టపోయిన ఆదివాసీలకు భూమి ఖరీదు తో పాటు కుటుంబానికి ఒక ఉద్యోగం, ప్రత్యేక ప్యాకేజీ, గృహ నిర్మాణం మరియు పునరావాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి బాధితులు కుంజ వెంకటరమణ, చిడెం నాగేశ్వరరావు, పూనెం జయ గోపాల్, కుంజా నాగేశ్వరరావు, మడకం పెంటయ్య, కుంజ ఆదిలక్ష్మి, పూనెం విజయ లక్ష్మి, మడకం నాగమణి, కొడెం నరసమ్మ, ఏనిక మంగమ్మ, మునిగల శారద, సోలం రోజ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్


విశాలభారతి, ఎల్కతుర్తి: ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ వధూవరులను ఆశీర్వదించారు.వారితోపాటు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ సోషల్ మీడియా ఎల్కతుర్తి టిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు వేముల సమ్మయ్య రవీందర్ రావు దూలం సుధాకర్ బాపు రావు మేకల బాబు రావు బిట్ల రాజు సల్వాల కుమారస్వామి హింగే శివాజీ రవీందర్ భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ముదురుతున్న ఎండలు

- **రెండుమూడు రోజులుగా పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు**
- **తగ్గిన చలి తీవ్రత**

**ఆమనగల్లు,విశాలభారతి :**





నిన్న మొన్నటివరకు చలి ఇబ్బంది పడిన జనాలు ప్రస్తుతం ముదురుతున్న ఎండలతో అవస్థలకు గురవుతున్నారు. గత రెండుమూడు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాత్రి వేళల్లో చలి తీవ్రత కూడా తగ్గింది. దీంతో జనాలు కూలర్లకు పని చెబుతున్నారు. కొబ్బరిబోండా, శీతలపానియాల దుకాణాలు వెలుస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటలు దాటిందంటే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఈ ఏడాది చలి ప్రభావం అంతగా కనిపించలేదు. డిసెంబర్, జనవరి మాసాల్లో కొంత ప్రభావం చూపింది. ఈ యేడాది కనిష్ట ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో జనాలు మూలన పడేసిన కూలర్లను మరమ్మతులు చేయిస్తున్నారు. పట్టణంలో కూలర్ల దుకాణాలు వెలిశాయి, అదేవిధంగా కొబ్బరి బోండాలు, శీతలపానియాల దుకాణాలు ఏర్పాటు చేశారు. గత వారం రోజుల క్రితం కొబ్బరిబోండ ధర రూ.20 వరకు ఉండగా, ప్రస్తుతం దాని ధర రెట్టింపు అయ్యింది.

**తగ్గిన చలి..**
జిల్లాలో చలి తీవ్రత తగ్గింది. గత వారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చలి తీవ్రతతో ఇబ్బందులు పడ్డ జనాలు ప్రస్తుతం కొంత ఉపశమనం పొందుతున్నారు. రాత్రి వేళల్లో సైతం ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను వినియోగిస్తున్నారు. మధ్యాహ్నం ఎండ తీవ్రత పెరుగుతోంది. గరిష్ట ఉష్ణోగ్రత 34 డిగ్రీల వరకు నమోదవుతుంది. ఫిబ్రవరి నెలలోనే మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత ఇలా ఉంటే.. మార్చి, ఏప్రిల్, మేలో దీని ప్రభావం మరింతగా పెరగనుంది.



# ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచి

- **దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే.**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు**

**సూర్యాపేట,విశాలభారతి:**
ప్రపంచ మానవాళికి విముక్తి చూపించేది ఎర్ర జెండా మాత్రమేననిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా "సిపిఎం పార్టీ 24వ మహాసభ రాజకీయ తీర్మానం, ముసాయిదా, సమీక్ష నివేదికపై నిర్వహించిన సామూహిక అధ్యయనం చర్చావేదిక" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూప్రపంచంలో దోపిడి, పీడన , వివక్షత, అణచివేత, ఆర్థిక సమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే అంతిమ పరిష్కారం అన్నారు.పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ చర్చ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లపల్లి నరసింహారావు, మేకన బోయిన శేఖర్ ,ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ పాల్గొన్నారు.



# రెడ్ బుక్ డే సందర్భంగా కమ్యూనిస్టు ప్రణాళిక పఠనం

**సూర్యాపేట, విశాలభారతి:**
ప్రపంచ పీడిత ప్రజలు తమ విముక్తి కోసం పోరాడడానికి కావలసిన ఆయుధాన్ని కారల్ మార్క్స్, ఎంగిల్స్ లు కమ్యూనిస్టు ప్రణాళిక అనే గ్రంధాన్ని అందించారని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు.
కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని 2020 నుండి రెడ్ బుక్ డే కార్యక్రమాలను అంతర్జాతీయంగా వామపక్ష సంస్థలు కొనసాగిస్తున్నాయని అందులో భాగంగానే శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు కమ్యూనిస్టు ప్రణాళికను చదవండి, చదివించండి, ఆచరించండి అంటూ పుస్తక పఠనాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 176 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు ప్రణాళికను మార్క్స్, ఎంగిల్స్ లు ప్రపంచ పరిణామ క్రమాన్ని అర్థం చేసుకొని తాత్విక దృక్పథంతో దీనిని రూపొందించారని, ఇదే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు దిక్సూచిగా ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలో కోరుకపోయే విధంగా విధానాలు చేపడుతున్నారని, దీంతో ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లి పేదరికం, నిరుద్యోగం, ఆకలి కేకలు పెరిగాయని అన్నారు. వీటిని మభ్య పెట్టడానికి మోడీ ప్రభుత్వం నమ్మకాలు, విశ్వాసాల పేరుతో ప్రజల మెదళ్లను పక్క దారి పట్టించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని విమర్శించారు. ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త ఈ ప్రణాళికను చదివి అర్థం చేసుకొని ఈ వ్యవస్థ పై పోరాడడానికి ప్రజలను సన్నహద్దం చేయడానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు , పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, పార్టీ టౌన్ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, పి వై ఎల్ జిల్లా నాయకులు వీరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంతోషిమాత దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

**సూర్యాపేట,విశాలభారతి:**
అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే ఆ బోలా శంకరుడు శ్రీ సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈ నెల 24 సోమవారం ఉదయం 10:15 నిమిషాలకు కలశ స్థాపనతో ప్రారంభమై ఉదయం , సాయంత్రం రుద్రహోమం ఈనెల 25 మంగళవారం ఉదయం, సాయంత్రం రుద్ర హోమం 26 బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతల తో అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకం చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పుష్పగిరి పీఠాధిపతి అభినవోదండ విద్యా భారతి స్వామి కర కమలములచే ప్రతిష్టా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారుల ఆశీస్సులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ,కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, బెలి దే అశోక్, బ్రాహ్మండ్లపల్లి మనోహర్ గుప్త, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య,భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులని గెలిపించి సత్తా చాటాలి

- **కులగణను మరలా చేపట్టడం బీసీ సంఘాల విజయమే**
- **జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి:**
ఈనెల 27 తారీఖున జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తూ ఎన్నికల్లో బీసీలను ఓట్లు వేసే యంత్ర పరికరాలుగా వాడుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను చేపడతామని ఇచ్చిన హామీ మేరకు చేపట్టి తూతూ మంత్రంగా చేపట్టి బీసీలను 42 శాతం చూపించడంతో బీసీ జెఏసి, బీసీ సంఘాల, పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం మరలా కులగణన చేయించడం ఎంబిసీ, బీసీ సంఘాల విజయమేనని అన్నారు. బీసీల్లో విప్లవం రాబోతుందని ఎన్నికల్లో అన్ని పార్టీలు పావులుగా వాడుకొని మోసం చేస్తున్నాయని తెలిపారు. బీసీలకు సంవత్సరానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఈడబ్ల్యూసి పేరుతో అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ విద్యార్థులకు మొండి చేయి చూపుతున్నారని దుయ్యబట్టారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య కు పది లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు, బీసీ మేధావులు, బీసీ పట్టభద్రులు ఐక్యమై బహుజన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఐక్యమై రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, కుంభం నాగరాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కుంభ వెంకన్న, వట్యాల శేఖర్, బడుగుల నాగార్జున, జానకి రాములు, సుమన్, పంతులు, గుంటూరు విజయ్, పెద్దబోయిన లింగయ్య, రాగం లింగయ్య, బోడపట్ల మధు, తదితరులు పాల్గొన్నారు



# డ్రైనేజీ పనుల నిధులు మంజూరు చేయండి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**నాచారం, విశాలభారతి:**
జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలో పరిష్కారించవలసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మరియు వాటర్ లైన్ అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, భైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు



# భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలన

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని సత్యనగర్ కాలనిలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంలో తాగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.
పైప్ లైన్ నిర్మాణంలో సమీపంలో ఉన్నటువంటి మంచి నిట్టి పైప్ లైన్ లకు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు నిర్వహించాలని తెలిపారు.ఈ పరిశీలనలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప , జల మండలి సూపర్వైజర్ బాలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates

# రాంచరణ్ సినిమాలో ప్రగ్యా



ముంబై బ్యూటీ ప్రగ్యాజైశ్వాల్ టాలీవుడ్ లో మళ్లీ బిజీ అవుతోందా? స్టార్ హీరోల చిత్రాల్లోనే అవకాశాలు అందుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది. ఈ సంక్రాంతి కి రిలీజ్ అయిన 'డాకు మహారాజ్' లో నటించింది. ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఆ రకంగా బాలయ్య అవకాశం ఇవ్వడంతో? మరో సక్సెస్ ఖాతాలో నమోదైంది. కొత్త ఏడాదిని అమ్మడు అలా లాంచ్ చేసింది. అటుపై వెంటనే అదే బాలకృష్ణ తో 'అఖండ2' లోనూ ఛాన్స్ అందుకుంది. ఇది పాన్ ఇండియా చిత్రం. బోయపాటి శ్రీను భారీ కాన్వాస్ పై తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాలో ఛాన్స్ రావడంతో ప్రగ్యా ఇమేజ్ రెట్టింపు అయింది. అలాగే సాయి శ్రీనవాస్ బెల్లంకొండ నటిస్తోన్న 'టైసన్ నాయుడు'లోనూ నటిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడికి మరో బంపర్ ఆఫర్ కూడా వరించినట్లు తెలుస్తోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో చరణ్ కి జోడీగా ఇప్పటికే జాన్వీ కపూర్ నటిస్తోంది. ఈనేపథ్యంలో ఇదే సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ ని ఓ కీలక పాత్రకు ఎంపిక చేసినట్లు సమాచారం. సినిమాలో ఆ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని మెగా లీకులందుతున్నాయి. ప్రగ్యా జైశ్వాల్ రోల్ చాలా మాసివ్ గా ఉంటుందిట.తొలుత ఆ పాత్ర కోసం అనసూయని తీసుకోవాలనుకున్నారుట. కానీ ఆమె ఇప్పటికే 'రంగస్థలం'లో మాస్ రోల్ చేయడంతో? ఫ్రెష్ నెస్ రాదని భావించి బుచ్చిబాబు ఫాంలో ఉన్న ప్రగ్యా జైశ్వాల్ అయితే బాగుటుందని అమెని అప్రోచ్ అయినట్లు వినిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి.

# స్టాండింగ్ ఓవేషన్స్ కోర్ట్




న్యాచురల్ స్టార్ నాని హీరోగానే కాదు నిర్మాతగా కూడా తన అభిరుచిని చూపిస్తున్నాడు. నాని నిర్మాతగా ఇప్పటికే 3, 4 సినిమాల దాకా వచ్చాయి ఐతే నాని నిర్మాతగా వస్తున్న లేటెస్ట్ సినిమా కోర్ట్. ఈ సినిమాను రామ్ జగదీష్ డైరెక్ట్ చేయగా ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రలుగా నటించారు. సినిమాను నాని సమర్పిస్తుండగా దీప్తి గంటా, ప్రశాంతి నిర్మిస్తున్నారు. రీసెంట్ గా కోర్ట్ సినిమా నుంచి ఒక సాంగ్ రిలీజ్ కాగా అది సూపర్ హిట్ అయ్యింది. ఇక కోర్ట్ సినిమా గురించి మరిన్ని డీటైల్స్ అందించేందుకు మీడియా ముందుకు వచ్చారు నాని అండ్ టీం. సినిమాలో ముఖ్యంగా పోస్కో చట్టం గురిచి చర్చించామని. సినిమాలో మెయిన్ లీడ్ ఎవరన్నది కాదు సినిమా కథ ఏంటన్నది ప్రధానమని అన్నారు. ఈ సినిమా కథ కోసం పోస్కో యాక్ట్ మీద దర్శకుడు రామ్ జగదీష్ చాలా రీసర్చ్ చేశాడని చెప్పారు నాని. అంతేకాదు సినిమాకు సంబందించిన మరికొన్ని డీటైల్స్ ట్రైలర్ లో తెలుస్తాయని. ఇక సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ సాధించే అర్హత ఉందని.. ఈ సినిమాకు ఆడియన్స్ స్టాండింగ్ ఓవేషన్ చేస్తారని. సాధారణంగా ఒక సినిమా సక్సెస్ అయితే మనం గెలిచినట్టు అనిపిస్తుందని కానీ కోర్ట్ సినిమా సక్సెస్ అయితే ఆడియన్స్ గెలిచినట్టు అవుతుందని అన్నారు నాని.తను నటించే సినిమాల కథ విషయంలోనే చాలా కేర్ తీసుకునే నాని ఇక నిర్మించిన సినిమా విషయంలో ఎలాంటి జాగ్రత్త వహిస్తాడన్నది తెలిసిందే. కోర్ట్ సినిమా ముఖ్యంగా పోస్కో చట్టం గురించి చెప్పబోతున్నారని తెలుస్తుంది. ఐతే నాని ఈ సినిమా మీద ఎంత నమ్మకం ఉంటే సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ డిసర్వ్ చేస్తుందని అన్నాడో అర్థం చేసుకోవచ్చు. అదీగాక ప్రియదర్శి చేసిన ఇలాంటి కొత్త ప్రయత్నాలు అన్నీ కూడా మంచి సక్సెస్ సాధించాయి. మరి ఈ కోర్ట్ కూడా వాటి సరసన నిలుస్తుందా లేదా అన్నది చూడాలి. నాని నిర్మించిన కోర్ట్ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నాని కాన్ ఫిడెంట్స్ చూస్తుంటే ఒక మంచి సినిమా తీశామన్నది కనిపిస్తుంది. మరి ఈ కోర్ట్ ని ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారు అన్నది సినిమా వస్తేనే తెలుస్తుంది.



# లవ్ స్టోరీ సూపర్

'రాయన్' సినిమా తర్వాత ధనుష్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్'. ఈ సినిమాతో ధనుష్ తన మేనల్లుడు పవిష్ నారాయణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. అల్లుడి బాధ్యతను ధనుష్ భుజాలపై వేసుకోవడంతో మొదటి నుంచే ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాలో హీరోయిన్స్‌గా అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్ నటించారు. ముఖ్య పాత్రలో మాథ్యూ థామస్ నటించారు. నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాపై తమిళ సినీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా హీరోయిన్ కీర్తి సురేష్ ఈ సినిమాకు తనదైన శైలిలో రివ్యూ ఇచ్చారు. కీర్తి సురేష్ 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' సినిమా ప్రీమియర్ షో చూశారు. సినిమా చూసిన తర్వాత కీర్తి సురేష్ స్పందిస్తూ.... సినిమాను ఇప్పడే చూశాను. సినిమా కొత్తగా అనిపించింది. ధనుష్ గారు మరోసారి మీ దర్శకత్వంలో విభిన్నమైన సినిమాను చూసే అవకాశం కల్పించారు. మీ మేకింగ్ స్టైల్ నాకు చాలా నచ్చుతుంది. అదే స్టైల్ ఇందులోనూ కొనసాగింది. సినిమాలో చాలా ఎక్కువ మంది నటీనటులు ఉన్నారు. వారందరినీ చక్కగా చూపిస్తూ, వారి పాత్రలకు ప్రాముఖ్యత కల్పిస్తూ కథను, స్క్రీన్‌ప్లేను నడిపించడం మామూలు విషయం కాదు. అందరిని అలా చూడటం చాలా సంతోషంగా అనిపించింది. స్క్రీన్‌పై పవిష్ ను చూస్తూ ఉంటే ధనుష్ గారిని చూసినట్లే ఉంది. ఆయన యాక్టింగ్, హావభావాలు, డైలాగ్ ఇలా ప్రతిదీ ధనుష్ గారిని గుర్తు చేసే విధంగా చేశాడు. మొదటి సినిమానే అయినా పవిష్ స్క్రీన్‌పై ఒదిగి పోయాడు. ఒక అద్భుతమైన సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టినందుకు అభినందనలు. మాథ్యూ థామస్ గారు మీ పాత్ర చాలా రోజులు గుర్తుండి పోతుంది. సినిమాలో మీ పాత్ర చక్కగా ఆకట్టుకునే విధంగా ఉంది. ప్రియాంకా మోహన్ నీ డాన్స్ చాలా బాగుంది. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ ఆకట్టుకున్నారు. సినిమా సక్సెస్ టాక్ తెచ్చుకున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అంటూ కీర్తి సురేష్ చెప్పకొచ్చింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.